19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 12 జులై 2025 | పేజీలు : 8

## వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11** : వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పట్టణాల్లో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్స్ లేని 316 వాహనాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారీతిన వాహన నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయడం, కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చాలన్ నుండి తప్పించుకోవడానికి వాహనాలపై ఫ్యాన్సీ నంబల్తో పాటు, తప్పుడు నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేస్తున్నారని, వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నంబర్లు తొలగించడం. నంబర్లు ప్లేట్లు విరగొడుతున్నారని, అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనదారుడు తన వాహనానికి నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లు బిగించుకోవాలని సూచించారు.

## పర్యావరణ హిత
# నిర్మాణాలకు పరిష్కారం చూపుతాం

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 11** : ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో "నెక్ట్స్ - జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ %ఆ% స్టీల్ స్ట్రక్చర్స్)" అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ"2024%-%25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ?80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం" అని వివరించారు. కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీట్(ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా

-2లో

### కాంగ్రెస్ పార్టీతోనే
## సామాజిక న్యాయం సాధ్యం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11:** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని, రాహుల్గాంధీ ఆలోచన విధానాన్ని అమలు చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తీర్మాణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఇందిరాభవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీఎం రేవంత్రెడ్డి క్యాబినేట్ సమావేశంలో నిర్ణయించడం హర్షణీయమన్నారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని, బలహీనవర్గాల హక్కుల సాధనకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. బిసిలకు 42 శాతం

-2లో

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

### -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11** : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మోతెలోని పార్టీ కార్యాలయంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి క్యాబినేట్లో తీర్మాణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వం తీర్మాణం చేయడం చారిత్రాత్మకమని, తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టి సీఎం రేవంత్రెడ్డి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. రిజర్వేషన్ల అమలులో కేంద్రం రాజ్యాంగ సవరణ చేయాలని, మున్సిపల్, పంచాయితీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు బిసిలకు రాజకీయ ఎదుగుదలకు గొప్ప అవకాశమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేలా అసెంబ్లీ, శాసనమండలిలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని, బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం స్పందించడం లేదన్నారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు మోర హన్మాండ్లు, గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, బాల ముకుందాం, ఆడువారి లక్ష్మణ్, రవీందర్ రావు, రాజిరెడ్డి, గంగారెడ్డి, రాజేందర్ రెడ్డి, మనోహర్రెడ్డి, నాగయ్య, సుధాకర్, సతీష్, శేఖర్, నారాయణ రెడ్డి, గంగరాజం. అనిల్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో శ్రీకారం కల్చరల్ కార్నివల్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11:** సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని, చదువుకునే ప్రక్రియలో ఎదురవుతున్నటువంటి ఒత్తిడిని సైతం జయించగలుగుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మల్యాల క్రాస్ రోడ్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వార్షిక ప్రణాళికలో భాగంగా శ్రీకారం పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాగణపతికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను చాలా సాధన చేయాలని మరియు విశ్లేషణాత్మక ధోరణిని పెంపొందించుకోవాలని వారు సూచించారు. విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం పాల్గొనే విధంగా ప్రోత్సాహాన్ని అందించి వివిధ కార్యక్రమాలకు ఎంపిక చేయాల్సిన అవసరం ఎంతగానో ఉంద న్నారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు వారు తెలుపుతూ నేడు శ్రీకారం పేరుతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చాలా వైభవంగా నిర్వహించామన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం




**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జూలై 11 :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యన్ సంగీత రాణి డి సుజాత జి శ్రీలత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ జనాభా విస్ఫోటనం వలన కలిగే లాభనష్టాలు దుష్పరిణామాలు ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం సామాజిక అసమానతలు ఎలా పెంపొందించబడతాయో ఫలితంగా దేశ అభివృద్ధి ఎలా కుంటుపడుతుందో వివరించారు. భావిభారత పౌరులుగా జనాభా విస్ఫోటనాన్ని నియంత్రించే బాధ్యత విద్యార్థులదే అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెలిబుచ్చిన కళాశాల మొదటి సంవత్సరం బీకాం విద్యార్థిని అథిక ఆనంను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అధ్యాపకులు అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, హెల్త్ క్లబ్ కో – ఆర్డినేటర్ జి నీరజ, జమున, మల్లికార్జున్, జ్యోత్స్న కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించిన డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 11 :** జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి నుండి ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన భాశెట్టి హరీష్ సాజిద్ పాషా ల ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస హాస్పిటల్ అధినేత డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెంట ప్రణయ్ తేజ జిల్లా ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ మెట్పల్లి బీసీ సెల్ ప్రెసిడెంట్ చిదుగు కృష్ణ గౌడ్ హాస్పిటల్ డైరెక్టర్ ఆవుట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 11 :** ధర్మపురి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని, సరుకులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ లత విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ సుమన్, ఎంపిడివో రవీందర్, కమిషనర్ శ్రీనివాసరావు, మేనేజర్ బాలె గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ హిత

# నిర్మాణాలకు పరిష్కారం చూపుతాం

**మొదటి పేజీ తరువాయి....** తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా... పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది” అని చెప్పారు. “తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం” అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హై-రైజ్ డిజైన్పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే

## సామాజిక న్యాయం సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...** రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి నివేదించారని, బిసిల 42శాతం రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉన్న కేంద్రం స్పందించడం లేదన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించడమేనని, ఎన్ని కుట్రలు చేసిన రిజర్వేషన్ అమలు ఆగేది లేదన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆటంకాలు సృష్టిస్తే బలహీన వర్గాల ద్రోహిగా మిలిగిపోతారని, సామాజిక న్యాయం సాధన దిశగా తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, హన్మాండ్ల జయశ్రీ, సిరాజోద్దీన్ మన్సూర్, ముకస్సర్ ఆలీ నేహల్, నక్క జీవన్, భీరం రాజేష్, గుండ మధు, అద్నాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ టైనీ టాట్స్లో

## కెప్టెన్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 11 :** విద్యార్థులకు పాఠశాల స్థాయి నుం డే నాయకత్వ లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని మరియు వారికి నాయకత్వ లక్షణాలను అలవర్చుకునేందుకు అవకాశాన్ని కల్పిం చాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో నిర్వహింపబ డిన వివిధ విభాగాల క్యాప్టెన్స్ వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల కు నాయకత్వపు లక్షణాల విశిష్టతను తెలిపాలని మరియు వాటిని అమలుపరచడానికి కావలసినటువంటి పద్ధతులను సైతం వారికి చక్కగా వర్ణించినట్లయితే నాయకత్వం లక్షణాలు పెంపొందించుకుంటారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు నూతనో త్సా హం కలిగించడానికి వారికి ప్రజాస్వా మ్యం పట్ల అవగాహన కల్పించడానికి సమాజంలో ఎదురవుతున్నటువంటి సమస్యలను పరిష్కరించే విధానాలను సైతం ప్రత్యక్షంగా విద్యార్థులకు పాఠశాల స్థాయిలో తెలియపరచడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించడం జరిగిందని ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు నేడు పాఠశాలలో వేడుకగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు.

## అల్ఫోర్స్లో శ్రీకారం కల్చరల్ కార్నివల్

**మొదటి పేజీ తరువాయి...**పలు సాం స్కృతిక కార్యక్రమాలు చాలా అలరింప చేశాయి. ప్రధానంగా విద్యార్థుల ప్రదర్శించి నటువంటి అమ్మానాన్న జీవితానికి మూలం నాటిక ఆలోచింప జేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 11:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు శుక్రవారం ధర్మపురిలో పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమం తదితర పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుభాస్కర్ మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, కామెర ప్రభాకర్,సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం, బెజ్జారపు లావణ్, పిల్లర్ల సురేందర్, నరేడ్ల శంకర్, ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, బాకీ అనిల్,ఓగేటి అంజన్న, కార్యదర్శి రంగు శ్రీధర్, కాశెట్టి హరీష్, పాత నాగరాజు, ఉయ్యాల వెంకటేష్ ,కోడిగంటి కిరణ్, కోల గంగాధర్, రాజశేఖర్ ,పులి రాజేష్ పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి




**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 11:** కోరుట్ల పట్టణంలోని రైజింగ్ స్కూల్ విద్యార్థులు విద్యార్థినులు వన మహోత్సవంపై అవగాహన కల్పిస్తూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. స్కూల్ కరాస్పాండెంట్ కుడేల రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి మొక్కలు నాటే ప్రాముఖ్యతను వివరిస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. విద్యార్థులు మాట్లాడుతూ మొక్కలు మనకు కావలసిన ఆక్సిజన్ను అందించడమే కాకుండా, ఫలాలను, నీడను కూడా ఇస్తాయని, మొక్కలు లేకపోతే వాతావరణంలో కాలుష్యం పెరిగి గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలు ఉత్పత్తి అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరాస్పాండెంట్ రాజేంద్ర ప్రసాద్ పిల్లలకు మొక్కల ప్రాధాన్యతను వివరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ కుడేల అఖిల్, డైరెక్టర్లు సవునాజ్ బేగం, మోహన్, అధ్యాపకులు సంబన, వెన్నెల, సుమయ్య, రమ్య, జ్యోతి, పరిక్, మానిక్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం

**-నియోజకవర్గంలో నవోదయ స్కూల్ ఇచ్చింది బిజెపి**
**-అభివృద్ధికి నిధులు కేంద్రం ఇచ్చినవే**
**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఆత్మ విమర్శ చేసుకోవాలి**
**బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,జూలై 11 :** తెలంగాణ ఏర్పాటు నుండి నుంచి బి ఆర్ ఎస్ పది సంవత్సరాలు పాలించింది. కోరుట్ల నియోజకవర్గంలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ తెరిపించలేకపోయింది, చెరుకు రైతులు కొన్ని సంవత్సరాలుగా ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకుండా ప్రజా సమస్యల్ని గాలికి వదిలి పది సంవత్సరాలు కాలయాపన చేసింది బిఆర్ఎస్ పార్టీ అని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్నారు ఆయన పట్టణంలోని ఆయన నివాసంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గనికి నిజామాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి అరవింద్,బిజెపి ప్రభుత్వం ఏం చేసింది అని అడగడం విడ్డూరంగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ పాలన పది సంవత్సరాల తో పాటు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులనే ఖర్చు చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పసుపు బోర్డు తెచ్చింది ధర్మపురి అరవింద్ కృషితోనే అని,కోరుట్ల నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగిన అవి కేంద్ర ప్రభుత్వం నిధులే అని , కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని అని డాక్టర్ చిట్నేని రఘు అన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పోలీస్

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూలై 11 :** కోరుట్ల పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రమ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎబి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యక్రమంలో రైటర్ గా విధులు



నిర్వహిస్తున్న ఉత్కం మారుతి గౌడ్ కి సమాచారం తెలుపగ మారుతి గౌడ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.మారుతి గౌడ్ వారం క్రితమే తనది ఎబి పాజిటివ్ రక్తం అని ఎవరికైనా అవసరం ఉంటే ఫోన్ చెయ్యమని చెప్పారు. ఈరోజు రక్తం అత్యవసరం అని ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమాయంతో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన మారుతి గాడ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, మెట్పల్లి సీఐ - అనిల్ కుమార్, ఎస్సై - కిరణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# అటవీ సంపదను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది

**-మెట్‌పల్లి అటవిశాఖ రేంజర్ పద్మరావు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (11) :** అటవీ సంపద రక్షణ ప్రతి ఒక్కరి భాధ్యతగా తిసుకోవాలని మెట్ పల్లి అటవిశాఖ రేంజర్ పద్మరావు అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అటవిశాఖ అధ్వర్యం లో గ్రామపంచాయతీ కార్యలయం లో గ్రామఅభివృద్ధి కమిటీ,గ్రామస్తులు ల తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రేంజర్ పధ్మరావు మాట్లాడుతు ఇబ్రహింహిట్నం మండలం లో అడవు విస్తారం గా పెరుతున్నాయని వాటి సంరక్షణలో అటవిశాఖ అధికారులతో పాటు గ్రామస్తులు భాధ్యత గా తిసుకోని అటవిలో ఉన్న టెకు చెట్లు నరకుండా వాటి సంరక్షణ భాధ్యతను స్వికరిం చాలన్నారు.అటవీ ఉత్పత్తుల సేకరణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అడవులు ఆక్రమణకు గురికాకుండా చుసుకోవలన్నారు. కలప కోసం చెట్లను నరికినట్లు సమాచారం వస్తె వెంటనే సంబదిత అదికారుల కు సమాచారం అందిచాలన్నారు. అనతరం వేములకుర్తి - కోజన్ కోత్తుర్ శివారులోని అటవి శాఖ ప్లాన్ టెషన్‌లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అటవిశాఖ సెక్షన్



అదికారి చైతన్య శ్రీ,బిట్ అదికారి గాండ్ల మధుసుదన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్,నాయకులు పోతరాజు శివరాజం,దోనికెన నారయణ, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుమ్మల గంగన్న,ఉపధ్యక్షుడు దుంపెట మహేష్ ,కోశాధికారి పుప్పాల అశోక్,రెటర్ సందుపట్ల వేణుగోపాల్, కమిటీ సభ్యులు కల్లెడ నరేంధర్ ,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య, లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్,బస రాజమల్లు, పట్నం రాములు,అల్లెపు చిన్న నర్సయ్య, ఇజాపు రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాటలో రైతుల చెంతకు విద్యుత్ యంత్రాంగం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపుర్ గ్రామంలో శుక్రవారం ఇబ్రహింపట్నం విధ్యుత్ శాఖ అదికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతిష్, అధికారులు రైతులను పంట పొలాల్లోనే కలిసి వారి సమస్యలు తెలుసుకొన్నారు. ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ



ట్రాన్స్ఫార్మర్‌లపై ఫ్యూజ్ లు పోయినపు డు సంబంధిత సిబ్బందికి సమాచారం అందిస్తే సరిచేస్తారని, కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి ప్రమాదాల బారిన పడవద్దని. ట్రాన్స్ఫా ర్మర్లు ఓవర్ లోడ్ అయితే అదనపు ట్రాన్స్ఫార్మర్లు అందిస్తామని, వదులుగా యుండి వేలాడే తీగల మధ్య అంతర స్తంభాలు వేస్తామని, కొత్త కనెక్షన్లు సత్వరంగా జారీ చేస్తామని తెలిపారు .ఈకార్యక్రమంలో సినియర్ లైన్ ఇన్స్‌స్పెక్టర్ సాంబమ్మూర్తి,నాయకులు మెర్తాడి గంగారెడ్డి,రావులగణేష్, సిబ్బందినునే శ్రీధర్,ఎలాల చిన్న స్వామి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రావుపేటలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, జులై 11 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యకర్తల సమావేశంశుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు చెల్లూరు రాంచందర్ గౌడ్ పాల్గొన్న ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించిగ్రామకార్యకర్తలు,నాయ కులతో చర్చించారు. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని, ప్రభుత్వ వైపల్యాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జూపాక కుమార్, మూగల సత్యం,ముల్కల గంగా రాం,పత్తిపాక వెంకటేష్, కొప్పుల సురేష్,గంగులనగేష్,కుశనపల్లి రవి, కనపర్తి సుధాకర్ రావు, దోరిశెట్టి మల్లేశం,భోగెరాజయ్య, అలుగునూర్ సతీష్, కుమ్మరి వెంకటేష్, మెరుగు కొమరయ్య, పూదరిరాజేందర్,నైనాలఅజయ్,అన్నమనేనివెంకటేశ్వరరావు, పిట్టల సంతోష్, బాలసాని సత్యం, మోకనపల్లి బాబు, కొదురుపాక అనిల్, గౌరు తిరుపతి, తరాల చంద్రయ్య, తరాల తిరుపతి, తాళ్ల పెల్లి సత్తయ్య, అలుగునూర్ మల్లేష్, కళ్ళు ప్రశాంత్, కీకల ఆదిత్య, ఏదునూరి చందు, పులి పోచయ్య, మోకిన పెల్లి సాగర్, కళ్ళు సంజయ్, గౌరు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా హరీష్ సాజిద్

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 11 :** జగిత్యాల జిల్లా టి యు డబ్ల్యూ జె ( ఐ జే యు ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంలో మెట్పల్లి పట్టణానికి చెందిన భాషెట్టి హరీష్ సాజిద్ పాషా ఇరువురు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్. గౌరవ సలహాదారుడు దాసం కిషన్ ఉపాధ్యక్షుడు జంగం విజయ్ లు శు భాకాంక్షలు తెలియజేశారు జిల్లా కార్యవర్గంలో మా ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మాకు చాలా సంతోషం జర్నలిస్టుల సమస్యలను జిల్లా కార్యవర్గ దృష్టికి తీసుకుపోవడానికి మాకు అవకాశం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా





కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా హరీష్ సాజిద్ మాట్లాడుతూ మాకు జగిత్యాల జిల్లా కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి సహకరించిన మా మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు గౌరవ అధ్యక్షునికి గౌరవ సలహాదారులకు టి డబ్ల్యూ జె (ఐ జే యు) ప్రింట్ మీడియా మెట్పల్లి కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు కృషి చేస్తామని తెలియజేశారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-ఇబ్రహింపట్నం విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండల కేంద్రం లోని విధ్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం విధ్యుత్ మరమ్మతులు జరుతున్నందున ఫిడర్ పరిధిలో విధ్యుత్ అంతరాయం కలగనీందని శుక్రవారం ఎఇ సతిష్ తెలిపారు. విధ్యుత్ వినియెగ దారులు సహకారించాలని ఉదయం 10 గంట ల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు విధ్యుత్ నిలిపివేయడం జరుగు తుంది. కావున గల విద్యుత్ వినియోగదారులు ,రైతులు సహకరించాలని ఎఇ పెర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంకు భూమి పూజ

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (11) :** ఇందిరమ్మ ఇల్లు మంజురైన లబ్దిదారులు ఇంటి నిర్మాణం కోసం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామం లో శు క్రవారం కాంగ్రెసు నాయకులు ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు భుమి పుజా కార్యక్రమం నిర్వించుకోగ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్దిదారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు భుమి పుజా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఇంటి నిర్మాణం 400నుండి 600 వందల అడుగు



లలోపు ఇంటీనిర్మాణం ఉండలన్నారు. లబ్దిదారులు వెంటనే పనులు చేసుకోని బేస్‌మెంట్ లెవల్లో రూపాయలు లక్ష, పిల్లర్ల లెవల్లో రుపాయలు1.25 లక్షలు, స్లాబ్ లెవల్లో రుపాయలు 1.75 లక్షలు, నిర్మాణం పూర్తయిన తరువాత రుపాయలు లక్ష నగదు వచ్చేందుకు సంబదిత ఇందిరమ్మ ఇంటి పర్యవేక్షణ శాఖ అదికారుల పరిశీలన అనతరం నేరుగా బ్యాంకు ఖాతా లోకి డబ్బులు పడేల చుస్తామన్నారు. ఈకార్యక్రమంలో యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్,సేవదళ్ మండల అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి,నాయకకులు పెంట లింబద్రి,బుర్రి ముత్యం, అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న,మాలేపు శంకర్, కల్లెడ గణేష్,తరి రామనుజం,కల్లెడ నరేంధర్,రాజవరపు మాలద్రి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

**-తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు**

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 11 :** ఉపాధ్యాయులకు సంబంధించి ఏడాదిగా పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి ప్రసాద్ రావు, నాయకులు డిమాండ్ చేశారు.జగిత్యాల మండలం లోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులను




కలుస్తూ తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు.తపస్ నాయకులు మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను, నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగనున్న పదోన్నతుల ప్రక్రియ లోపీఎస్ హెచ్ఎం ప్రమోషన్లలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలని ప్రసాద్ రావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కొలుముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రమేష్,దేవరకొండ శ్రీనివాస్ గుండు రామకృష్ణ, జంగిలి గంగాధర్, మండలం ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవిందును విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జులై 11 :** ఇక్కడి రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు.ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా



2015లో లే ఆఫ్ ప్రకటించిందన్నారు. సక్రమంగా నడుస్తున్న కర్మాకారాన్ని మూసివేయగా సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోయి ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం గానే ప్రస్తుతం చెరుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. కొంతమంది చెరుకును పండించలేక, మరి కొంతమంది రైతులు చెరుకును పండించి దూరప్రాంతాల్లో ఉన్న చక్కెర కర్మాగారాలకు తరలించు కుంటూ వ్యయ ప్రయాసాలను ఎదుర్కొంటున్నార న్నారు.గతంలో జరిగిన ఎన్నికల్లో చక్కెర కర్మకారాన్ని స్వాధీనం చేసుకొని నడిపిస్తామని హామీనిచ్చి అది నెరవేర్చకుండానే అప్పటి సీఎం కేసీఆర్ రైతులను నయవంచనకు గురి చేశారని గుర్తు చేశారు.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాల లను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కుతుందన్నారు. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కొని నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించ డానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరం తరం కృషి చేస్తున్నామని తెలిపారు. కానీ ఇదంతా తెలియని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని, ఇది చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారానికి తెర లేపుతున్నారని అన్నారు.పసుపు బోర్డు ఏర్పాటుతో ఇక్కడే రైతులకు ఎంతో మేలు చేకూర నుందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు మేలు కలగడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ నేతలు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి విమర్శలు మానుకొని అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు.

# విద్యార్థులకు పెన్నులు,నోటు పుస్తకాలు పంపిణీ

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం సహకారసంఘ బ్యాంకు అధ్వర్యం మండలం లోని వర్షకోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శు క్రవారం కేడీసీ బ్యాంకు ల చైర్మన్ కోండురి రవీందర్ రావు జన్మదిన



సందర్భంగా ఫైనాన్షియల్ లిటరసీ అనే కార్యక్రమం క్రింద 9 ,10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు , పెన్నులు ,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్,బ్యాంక్ మేనేజర్ కె రామకృష్ణ, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జి మారుతి,ఇమ్మానియేల్ ,రాము ఉపాధ్యాయులు శ్రీనివాస్, మమతా,అనిత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**-తెలంగాణ కోఆర్డినేటర్ డా. కాయిత శంకర్**

**జగిత్యాల ప్రతినిధి జులై 11 :** టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ నుండి 2025 సంవత్సరంకు గాను అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును అందిస్తున్నామని, ఈ సందర్భంగా తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుటొలాసా యునివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ శు క్రవారం ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి



ఉన్న వారు జులై 30వ తేదీ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఆగస్టు 17న మహారాష్ట్రలోని షోలాపూర్ యూనివర్సిటీ అధికారుల చేత అవార్డు ప్రదానం చేస్తారని శంకర్ వివరించారు.దరఖాస్తులు 9491322556 వాట్సాప్ నెంబర్ కు పంపించాలని ఆయన సూచించారు.

# చిన్నాపూర్‌లో నేడు ఉచిత మల్టీ మెగా వైద్య శిభిరం

**జగిత్యాల ప్రతినిధి జులై 11 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో శనివారం ఉచిత మల్టీ మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రముఖ గాయకులు ఎస్వి మల్లిక్ తేజ తెలిపారు.వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం వీ మ్యూజిక్ సారథ్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిభిరం చిన్నాపురులోని ప్రాథమిక పాఠశాల లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్యులు పరీక్షలు చేస్తారని తెలిపారు.జనరల్ ఫిజీషియాన్, జనరల్ సర్జరీ, స్త్రీ సంబంధిత సమస్యలు, కీళ్ళు, ఎముకలు, చెవి, ముక్కు, గొంతు, కంటి, వెన్నెముక, గుండె పరీక్షలు,చర్మవ్యాధులు, ఊపిరి తిత్తుల వ్యాధులు, చిన్న పిల్లల తదితర వైద్యులు శిభిరంలో పాల్గొని పరీక్షస్తారని మల్లిక్ తేజ వివరించారు.చిన్నాపూర్ చందయ్యాపల్లె గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిభిరానికి హాజరై వారి ఆరోగ్య సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకెళ్లి పరీక్షలు చేయించుకుని మందులు, అవసరమైన వారికీ ఆపరేషన్లు చేయించుకోగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డ్రై డే పాటించాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్ధిపుర్,ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ, ఎర్రపుర్, అమ్మకపెట్,ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో శుక్రవారం గ్రామపంచాయతి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పరిసారలను పరిశుభ్రంగా ఉంచుకోవలని,ప్రతి శుక్రవారం డ్రై డే పాటీంచాలనీ గ్రామస్తులకు సిబ్బంది సుచించార. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు సంబరాలు

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 11 :** ఆషాడమాసం శుక్రవారం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో శుక్రవారంనాడు మహిళలు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొని గోరింటాకు సంబరాలు జరుపుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఆలయంలో జరిగిన గోరింటాకు సంబరాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



లిఫ్ట్ అడగడమే శాపమై..

# బైకు పైనుంచి పడి అంగన్వాడీ టీచర్ మృతి

## -మద్దిమల్లలో విషాదం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 11 :** విధులు ముగించుకుని ఇంటికి వెళ్తూ ఓ ద్విచక్రవాహనదారు డిని లిఫ్ట్ అడగడమే ఆ అంగన్ వాడీ టీచర్ పాలిట శాపమైంది.అతడ బైకును వేరేదారికి మళ్లించడంతో భయపడి కిందకు దూకింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి చేరుకుంది.ఆ తర్వాత చికిత్స పొందు తూ తుదిశ్వాస విడిచింది.వీర్నపల్లి మండలం మద్దిమల్లకు చెందిన మాజోజు స్వరూప (52) లోద్ది తండాలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తోంది.ఈ నెల 7న విధులు ముగించుకుని ఇంటికి వెళ్తూ.. బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని లిఫ్ట్ అడిగింది. గ్రామ శివారులోకి చేరుకోగానే యువకుడు మద్దిమల్ల వెళ్లకుండా బైకును వేగంగా గుండారం వైపు అటవీప్రాంతంలోకి మళ్లించాడు.దాంతో భయపడ్డ స్వరూప బైక్ పైనుంచి దూకింది. తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి చేరుకుంది.స్థానికులు గమనించి ఆమెను వెంటనే అంబులెన్స్‌లో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నాలుగు రోజులుగా మృత్యువుతో పోరాడి శుక్రవారం ఆమె మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల జిల్లా దవాఖానకు తరలించారు. మృతురాలి కుమారుడు విష్ణు సాగర్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు, మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు.మద్దిమల్లలో విషాదం శోఖ సముద్రమైన గ్రామస్తులు విద్యార్థులు

**అంగన్వాడీ టీచర్ మృతికి కారుడైన వ్యక్తి ని ఉరితీయాలి**

అంగన్వాడీ టీచర్ స్వరూప మరణించినట్లు తెలుసుకున్న మద్దిమల్ల గ్రామస్తులు అంగన్వాడి విద్యార్థులు వారి తల్లి దండ్రులు శోఖ సముద్రం అయ్యారు,దీంతో మద్దిమల్లలో విషాదం అలుముకుంది.మా టీచర్ మృతి చెందినదా అమ్మా అంటూ అంగన్వాడీ విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో కన్నీటి పర్యాంతమయ్యారు,అంగన్వాడీ టీచర్ స్వరూప మృతికి కారుకుడైన వ్యక్తి ని గుర్తించి ఉరితీయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# వీర్నపల్లి మండలంకు శాశ్వత ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

## -బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 11 :** వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంకు శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అన్నారు. అన్ని రకాల అవసరాలకు ఆధార్ కార్డు కీలకం అవుతున్న తరుణంలో ఆధార్ సెంటర్ లేకపోవడం విడ్డూరం అని అన్నారు. మారుమూల అటవి గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బందులు పడుతు న్నారని, ఆధార్ కార్డులలో ఎన్నోరకాల సవరణలు, అప్డేట్స్, బయోమెట్రిక్స్ అప్డేట్ లాంటి వివిధ పనులు ఉండటం మూలంగా జిల్లా కేంద్రంలో మాత్రమే ఆధార్ సెంటర్ ఉండటం మూలంగా ఇబ్బందులు తలెత్తున్నాయి అని అన్నారు.మరి ముఖ్యంగా రవాణా సౌకర్యం లేక మారుమూల గ్రామాల్లో ఇబ్బందులు పడుతూ ఆధార్ సెంటర్ కి వెళ్ళే సమయానికి సమయం సరిపోక జాప్యం జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే మండల ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు అందించాలని ప్రభుత్వం కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల అశోక్, గజ్జెల భూమరాజు, మల్యాల నవకాంత్, గజ్జెల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 11 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఎల్లారెడ్డిపేట మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక పాత బస్టాండులో తన చిత్రపటం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి జన్మదిళ వేడుకలు జరిపారు, అనంతరం స్థానిక కొత్త బస్టాండులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్రక్షులు రేపాక రాంచంద్రారెడ్డి మాజీ అద్యక్షులు తిరుపతి రెడ్డి,ప్రదాన కార్యదర్శి నందినరేష్ నాయకులు గణేష్,సందుపట్ల లక్ష్మారెడ్డి, కుమార్ యాదవ్, మాలోత్ సాయి కిరణ్ నాయక్ ,రంజిత్ రవి కొత్త వేణు, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు దుంపెన స్రవంతి లహరి,బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌పెన్నులు అరటిపండ్ల పంపి ణీ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు దుంపెన స్రవంతి ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెండ్లు అరటిపళ్ళు పంపిణీ చేశారు.

## పట్టాభిరామ్ సంస్మరణ సభకు హాజరైన ఖని మెజీషియన్లు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 11 :** ఇటీవల దివంగతులైన ప్రముఖ ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బివి పట్టాభిరామ్ సంస్మరణ సభ కు గోదావరిఖని నుండి పలువురు ఇంద్రజాలికులు హాజరయ్యారు.శు క్రవారం హైదరాబాద్ సత్యసాయి నిగమాగమంలో 'పట్టాభి జీవితోత్సవం' పేరిట నిర్వహించగా ఖని మెజీషియన్లు మేజిక్ రాజా, హరి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలతో నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇంద్రజాల వ్యాప్తికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు, ప్రజలకు మానసిక సమస్యలు తొలగించి మనో స్థైర్యాన్ని కలిగించారన్నారు. ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన మెజీషియన్లు మల్లేశం, యతిరాజ్, ఎంఏ కరీం, పూర్ణ చందర్, బాంబుల శీనన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక జూలై 11 :** భారతీయ జనతా పార్టీ వీణవంక అధ్యక్షుడుబత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో బస్టాండ్ చౌరస్తాలో కేకులు కటింగ్ చేసి సీట్ల పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడారు. బండి సంజయ్ కుమార్ ఎల్లవేళలా ఆయురారోగ్యంతో ప్రజాసేవలో ఎప్పటికి ఉండాలని భారతీయ జనతా పార్టీ వీణవంక శాఖ తరపున కోరుకుంటున్నాము. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తయారై ఏబీవీపీ లీడర్గా ఎదిగి ఒక బ్యాంకు డైరెక్టర్గా రాజకీయ జీవితం ప్రారంభించి మెంబర్ అఫ్ పార్లమెంటరీగా కేంద్ర మంత్రిగా ప్రజల కు సేవలు అందిస్తున్న పేద విద్యార్థులకు సైకిల్స్ మోడీ కిట్టు ఓ వినూత్న ఆలోచనతో ఆయనే పుట్టినరోజు కానుకగా చేయడం కరీంనగర్ పార్లమెంటు పేద ప్రజలకు సంతోషకరమైన విషయముగా పేద ప్రజలు భావిస్తున్నారు ఇలాంటి నాయకుడు కరీంనగర్ పార్లమెంట్లో ఉండడం పేద ప్రజలు ఆనందానికి హద్దులు లేవు అని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, అది రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, లింగారెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఉడుత కుమార్, రవీందర్, దాసారపు రాజు, అశోక్, రాకేష్, దామోదర్, ఓదెలు, స్వామి, వీరాస్వామి, తిరుపతి రెడ్డి, నాగరాజు,రవీందర్ రెడ్డి, రాజయ్య, అరవింద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేకేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 11 :** సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి,వెంకటి,గొల్లపల్లి మల్లేశం, రవిందర్ గుప్తా, మహబూబ్ మిట్టపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 11 :** కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాసరి రాజాలింగు పలువురు శ్రీ అన్ష కార్తికేయ పుట్టినరోజు వేడుకల్లో శుక్రవారం పాల్గొన్నారు.ఎఫ్ సి ఐ టర్నింగ్ లో గల కాశీపల్లెలో గల బ్యాంక్ టి హాల్లో తెలంగాణ నేషలిస్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ -మేకల అక్షయ కుమారుడు శ్రీ అన్ష కార్తికేయ పుట్టినరోజు వేడుకల్లో ఆయనతోపాటు షకీల్ ఫెరోజ్ ప్రణయ్ గౌడ్ కిరణ్ గౌడ్ శరన్ సోహెల్ నవీన్ తోపాటు కమాన్ పూర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్ పాల్గొని చిన్నారికి కేక్ తినిపించి ఆశీర్వదించారు.

# కోతుల, కుక్కల బారి నుంచి పట్టణ ప్రజలను కాపాడండి

**-మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ ఆర్డిఓ కమిషనర్లకు విజ్ఞప్తి**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, జూలై, 11 :** హుజరాబాద్ పట్టణంలో విచ్చలవిడిగా కోతులు కుక్కల ప్రజల మీద దాడి చేయడం కరవటం ఇలాంటి సంఘటనలు చేపట్టి ఇప్పటివరకు హుజరాబాద్ పట్టణంలో కొంతమంది మరణించడం ఎన్నో మంది గాయాలు కావటం ఇంత జరుగుతున్నప్పటికీ హుజురాబాద్ జమ్మికుంట పట్టణాలలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు పట్టించు కోకపోవడం చాలా బాధాకరమైన విషయం అని హుజురాబాద్ డివిజన్ మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణములో ఎవరి ఇండ్ల మీద చూసిన కోతులు కనబడుతు న్నాయి ఈ కోతులు ప్రజలపై దాడి చేయడం ఇళ్లల్లో చొచ్చుకొని వచ్చి ఇంట్లో వండిన అన్నము రొట్టెలు ఇతర వస్తువులను ఎత్తుకొని పోవటం ఇంట్లో ఉన్న ప్రజలు కోతులను ఇల్లగొట్టడానికి ప్రయత్నం చేస్తే ఆ ఇంట్లో ఉన్న వ్యక్తులు మీద దాడి చేయడం కరవటం ఎక్కడంటే అక్కడ మీద దాడి చేసి గాయపరచటం కరవటం ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రైవేట్ హాస్పిటల్ లకు వెళ్లి లేక ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి ఇంజక్షన్లు ఇచ్చుకోవడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి ఇంత జరుగుతున్న ప్పటికీ హుజురాబాద్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ వారి సిబ్బందికి దృష్టికి వచ్చినప్పుడు కూడా వారు పట్టించుకోక పోవడం చాలా బాధాకర మైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు గతంలో మున్సిపల్ పాలకవర్గం ఉన్నప్పుడు రెండు మూడు సార్లు కోతులను పట్టుకొని వెళ్లి ఇతర ప్రాంతాలలో అడవిలో విడిచిపెట్టిన సంఘటనలు ఉన్నాయి పాలకవర్గం సమయం ముగిసినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కసారి అయినా మున్సిపల్ కమిషనర్ సిబ్బంది ఈ కోతుల కొరకు కానీ కుక్కల కొరకు కానీ ఒక్కసారి అయినా చర్యలు చేపట్టిన పాపాన లేదు అందుకే కరీంనగర్ జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ హుజురాబాద్ ఆర్డీవో హుజురా బాద్ మున్సిపల్ కమిషనర్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ చొరువా తీసుకొని వెంటనే కోతులను పట్టణాలనుండి తరిమివేయడానికి ప్రయత్నం చేయాలని అలాగే కుక్కలు కూడా చాలా అయినాక ఆ కుక్కలను కూడా పట్టుకొని వెళ్లడా నికి చొరువా తీసుకోవాలని శుక్రవారం రోజు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ డిఆర్ఓ ఆర్ డి ఓ వరంగల్ మున్సిపల్ ఆర్ జె డి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారికి విజ్ఞప్తి చేశారు కోతుల మరియు కుక్కల భారీ నుండి పట్టణాలలో ఉన్న ప్రజలను కాపాడాలని వారికి సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# గణిత విభాగములో డాక్టరేట్ అందుకున్న ఎనగందుల శ్రీను



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 11 :** చిన్న నాటి నుండి పట్టుదలతో చదివి కష్టపడెవారికి పేదరికం అడ్డుకోబోదని, నిరూపించాడు శ్రీను, మరిమడ్ల రెసిడెన్షియల్ స్కూల్ లో 10వ తరగతి పూర్తి చెస్కోని పై చదువులకోసం ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చాడు, గణితం అంటే భయపడె వారికి కనువిప్పులా అదే గణితంలో phd పూర్తి చేసిన కూలి కుటుంబం లో పుట్టిన బిడ్డ శ్రీను . రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎనగందుల దేవయ్య-చంద్రవ్వ దంపతుల రెండవ కుమారుడు ఎనగందుల శ్రీనుకు ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసినందుకు డాక్టరేట్ ను అందించింది.ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. శ్రీరామ్ రెడ్డి గారి పర్యవేక్షణలో "ఏ న్యూమరికల్ మెథడ్ ఆఫ్ హిట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఆన్ ఎంహెచ్డి బౌండరీ లేయర్ ఫ్లో ఆఫ్ విలియమ్స్ అండ్ ఫ్లూడ్ ప్రాబ్లమ్స్" అనే అంశంపై తన తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్‌ను అందించారు.వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రీను తల్లిదండ్రు లు శ్రీనుని పై చదువులకు ప్రోత్సహిం చడం వల్ల ఎల్లారెడ్డిపేటలోనే ఇంటర్మీ డియట్ పూర్తి చేసుకున్న శ్రీను,పై చదువుల నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లారు. అక్కడ శ్రీను మేనమామ, అత్తమ్మలు దరువుఎల్లన్న - జయసుధల ప్రోత్సాహంతో 2009 నుండి 2012 వరకు నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు.డిగ్రీ చదువుతున్న సమయం లోనే తెలంగాణ ఉద్యమం లో నిజాం కళాశాల విద్యార్థిగా ఉద్యమం లో కుడా కీలక భూమిక పోశించాడు దరువు ఎల్లన్న ల నేత్రత్వం లో ఉద్యమం లో కూడా ముందు వరుసలో నిలబడ్డాడు, అదే పట్టుదలతో ఉస్మానియా యూనివ ర్సిటీలో 2012 నుండి 2014 వరకు ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్, 2014 నుండి 2015 వరకు బిఈడి ని పూర్తి చేశారు. అదే విశ్వవిద్యాలయంలో 2018 లో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ రామ్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థిగా చేరారు..తను పీజీ చదువుతున్న సమయంలోనే యూజీసీ నుండి పీజీ మెరిటేరియల్ ఫెలోషిప్ అందుకున్నారు. ఉస్మానియ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న ఎనగందుల శ్రీను కు యూనివర్సిటీ అధ్యాపకులు, ఉస్మానియా విద్యార్థులు,ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్ రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 11 :** వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో మహిళలు బోనాలు ఒడిబియ్యం సమర్పించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి గ్రామంలోని గ్రామదేవతలకు ప్రతి ఆశాడ మాసంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని గ్రామంలో చెరువు కుంటలు నిండి పొంగి ప్రవహించాలని పాడిపంట పిల్లాపాపలతో అందరినీ చల్లగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొలాస ఆలయంలో


# ఘనంగా కుంకుమ పూజలు



**చురకలు ప్రతినిధి జగిత్యాల జూలై 11 :** జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో శు క్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ఎల్వోసి మంజూరు

**-2 లక్షల 50 వేల ఎల్వోసి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 11 :** పేద ప్రజలకు అండగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్వోసీలు ఇప్పిస్తూ భరోసా కల్పిస్తున్నారు. మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం సుందిల్లా గ్రామానికి చెందిన బోయిరీ మహేష్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల 50వేల ఎల్వోసి మంజూరు చేయించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బాధితునికి ఎల్ఓసి పత్రాలను అందజేశారు.2లక్షల 50వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు బోయిరీ మహేష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 11 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి కెడిసిసి చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ అందె శుభాష్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి బాల నర్సాగౌడ్ గుండాడి వెంకట్ రెడ్డి శ్రీనివాస్ పరశురాం గౌడ్ తిరుపతి నాయక్ బాలా గౌడ్ హాసన్ భాయ్ దూస శ్రీనివాస్ , శ్రీకాంత్ శివరాత్రి దేవరాజు మందాటి రాములు సింగారం దేవరాజ్ సుధాకర్ రావు సిత్యా నాయక్ బంటి, ప్రమోద్, రామ భీమేశ్వర్, తదితరులు పాల్గొని ఈ జన్మ దిన వేడుకలు జరుపుకున్నారు.

# బాధిత కుటుంబానికి క్లాస్మేట్స్ ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 11 :** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన విశ్వనాథుల పూర్ణచందర్ కవిత దంపతుల కూతురు ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని కవిత ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించి పుట్టాడు శోకాన్ని మిగిల్చి పోయింది.ఈ విషయం తెలుసుకున్న కవిత పదో తరగతి క్లాస్మేట్స్ స్వామి, చక్రపాణి, శ్రీనివాస్,ప్రశాంత్, కిషన్, యూసుఫ్ పాషా,ఎన్ పద్మ,ఏ పద్మ, బాలయ్య,శశిధర్, బి శ్రీనివాస్‌లు కలిసి శు క్రవారం వారి ఇంటికి వెళ్లి పుట్టెడు దుఃఖంతో ఒక్కగానొక్క కూతురును కోల్పో యిన ఆ తల్లిదండ్రులను ఓదార్చి అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలని పరామ ర్శించి 33,500 నగదును అందజేసి వారు పలువురికి ఆదర్శంగా నిలిచారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**చురకలు విలేకరి, బీర్ పూర్, జులై 11 :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక చైర్మన్ ఎరుకుల నారాయణ అన్నారు. శుక్రవారం బీర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో వినియోగదారుల నుండి 10 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ సిబ్బందికి సహకరించాలని, రైతులు తమ వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. వినియోగదారులకు ఏలాంటి సమస్యలున్నా సిబ్బందికి దృష్టికితీసుకరావాలన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై,విద్యుత్ ఆదాపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ, రాజాగౌడ్, ఎస్ఈ సుదర్శనం, అధికారులు రాజిరెడ్డి, తిరుపతి, సింధూరశర్మ, శంకర్, శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్, రాజేశం, రాజు, రాకేష్, సంతోష్, శ్రీనివాస్, వేణు, సతీష్, సిబ్బంది, వినియోగధారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల మద్దతు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 11 :** తెలంగాణ ప్రజలు కేసీఆర్ ఫాంహౌస్ పాలనను నిరాకరించి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసే కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించారని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్షేమ పథకాలపై విశ్వాసం చూపి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం దళితుల నుండి రైతుల వరకు ప్రతి వర్గాన్ని మోసం చేసినదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, లక్ష రూపాయల రుణమాఫీ, ఖాదీ బోర్డు అవినీతి, ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ మూసివేత వంటి అంశాల్లో కేసీఆర్ పరిపాలన విఫలమైందని వివరించారు. జాతీయ స్థాయిలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసి, వరి రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం వంటి పథకాలతో ప్రజలకు మద్దతు అందిస్తోందన్నారు.కెసిఆర్ పరిపాలనలో 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారంటూ, ప్రస్తుతం ప్రతి నెల రూ.6000 కోట్ల వడ్డీ బరువు తెలంగాణ ప్రజలపై పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్తు వంటి పథకాలతో ప్రజల అవసరాలను తీర్చిందన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో రైతులు, విద్యార్థులు, మహిళలు బాధలు పడ్డారని, తాజాగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీ అర్వింద్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 11 :** నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు లేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. శుక్రవారం మెట్ పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ గురువారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే సంజయ్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కోరుట్ల నియోజకవర్గంలో గత 18 నెలలు ఎమ్మెల్యేగా ప్రాతినిత్యం వహిస్తున్న మీరు ఏం చేశారో చెప్పాలని, ఈ ప్రాంతంలో కనీస ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు శిథిల వ్యవస్థలో ఉంటే అభివృద్ధి చేయలేని స్థితిలో మీరున్నారన్నారు. రైతులకు షుగర్ ఫ్యాక్టరీ విషయంలో సమాధానం చెప్పాలని, ఎంపీ అరవింద్ చేసిన అభివృద్ధి ఈ పార్లమెంట్ ప్రజలకు తెలుసునని, ప్రతి గ్రామంలో ఎంపీ నిధుల నుండి సిసి రోడ్లు, కుల సంఘ భవనాలు, హైమాస్ లైట్లు, నవోదయ పాఠశాలలు, పసుపు బోర్డు, రైల్వే అభివృద్ధి, తన ట్రస్ట్ ద్వారా వందల మంది పేద పసిపిల్లలకు ఉచిత వైద్యం అందించి ప్రాణాలు కాపాడారన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ సదాశివ గుంటుక, బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గసభ్యులు ధోనికెల నవీన్, పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, మల్లాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గోపిడి, కోరుట్ల ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షనర్ల హక్కు



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 11 :**

ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు చెల్లించాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వం నుంచి పొందడం వారి హక్కని తమ అసోసియేషన్ సభ్యుల తరపున వేసిన కేసులో హైకోర్టు తీర్పునిచ్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఉచితాలపై ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైం దని,ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యోగుల్లో,పెన్షనర్లలో అసంతృప్తి పెరిగే ఆస్కారం వుంటుందని ,ఆ రిటైర్మెంట్ ఉద్యోగులకు రెండు నెలల్లోగా ప్రయోజనాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింద న్నారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథమ్, ఉపాధ్యక్షులు ఎం.డి.యాకూబ్, వెల్మల ప్రకాష్ రావ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు,కే.సత్యనారాయణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ఉప్పుగళ్ల మురళీధర్, బొబ్బిటి కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్న ఏఎన్ఎం శిరీష



**జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణ మోతె వాడ హెల్త్ సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మాదేశి శిరీష కు ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్ గా ఆయిల్నేని సృజన్ అవార్డు, ఉత్తమ సూపర్ వైజర్ కుద్దుస్,ఉత్తమ ఏ ఎన్ ఎం సరిత, ఉత్తమ ఆశ కార్యకర్త జల తదితరులు అవార్డులు, ప్రశంసా పత్రాలను జిల్లా అధికారుల నుండి అందుకున్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది మోతె వాడ అర్బన్ హెల్త్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్యాశాఖధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ సృజన్, శిరీష తో పాటు ఉత్తమ సేవలు అందించినందులకు అవార్డు లను అందజేశారు.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన తాహసిల్దార్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (11) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.ఈసందర్భంగా అయనమాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి పాఠశాలలోని మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల విద్యధికారి బందారి మధు ,ఉపాధ్యాయులు ,విద్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రతపై సఖి టీం అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 11 :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఆడపిల్లల భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సఖి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి టీం సి ఎ .కట్కూరి లావణ్య వారి బృందం ముఖ్య అతిథులుగా హాజరై హైస్కూల్ విద్యార్థులకు భద్రతాపరమైన అంశాలపై విలువైన సమాచారం అందించారు. అనంతరం సఖి టీం సభ్యులు మాట్లాడుతూ బాల్య లైంగిక దౌర్జన్య నిరోధక చట్టమైన ఫోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈ చట్టం ప్రకారం చిన్నారుల పట్ల లైంగిక వేధింపులు చేసిన వారు కఠిన శిక్షలను ఎదుర్కొంటారని తెలిపారు. మైనర్ (18 సంవత్సరాల లోపు) మరియు మేజర్ (18 సంవత్సరాల పైబడిన వారు) మధ్య వయో పరిమితి తేడాలను కూడా వివరించారు. ఎవరికైనా భద్రతా సమస్యలు ఎదురైతే 181 సఖి టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని సూచించారు. విద్యార్థులు అనవసరమైన విషయాల్లో ఇరుక్కోకుండా చదువుపైనే దృష్టి పెట్టాలని, ఏదైనా ఇబ్బందులు ఎదురైతే తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యానికి వెంటనే సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, పాఠశాల ప్రబంధకారిణి, సమితి సభ్యులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల 60ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ని ఆహ్వానించాలి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11 :** జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎలగందుల రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భం గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు కళాశాల అధ్యాపకులతో పాటు ఎన్ సి సి విద్యార్థులు ఘన స్వాగతం పలుకగా, కళాశాల ఎన్ సి సి క్యాడెట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కళాశాల ఆవరణలో పూల మొక్కను నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడు తూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు. కళాశాల పూర్వ విద్యార్థులు కూడా 60 వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు, సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాల కు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని పిలవాలని తెలిపారు. కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ గురించి తెలిపారు. కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి, ఆడిటోరియం భవన నిర్మాణం, నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వా నికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, కోర్సులు, అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్,కళాశాల పూర్వ విద్యార్థులు,అధ్యాపకులు, పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమయపాలన పాటించాలి



**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11 :** జిల్లా కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా సూచించారు. జిల్లా కలెక్టర్‌లోని వివిధ శాఖల అన్ని కార్యాలయాలను శుక్రవారం నాడు అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ అధికారులు సమయ పాలన పాటించాలని,పెండింగ్ లో ఉన్న ఫైలను వెంటనే పరిష్కరిం చాలని, ప్రజావాణిలో దరఖాస్తులను పెండింగ్ ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమయపాలన తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత సంబంధించిన అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో, సెక్షన్ సూపరెండేంట్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 11 :** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తోందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ.19,46,500 విలువైన 40 చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు అవసరమైన వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11 :** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 15 వ తేదీన ఇందిరా పార్క్ దగర నిర్వహించే ఛలో హైదరాబాద్ బీసీ ల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమేనన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదు బీసీలను మోసం చేయడానికి ఇది మరో రూపం మాత్రమే పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడమొక్కటే పరిష్కారమన్నారు. ఆ ప్రయత్నం చేయకుండా ఏమి చేసినప్పటికీ బీసీలను మోసగించడం తప్ప మరేం కాదని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం కాకుండా తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కలుపుకొని అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసిల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీల వరకు రాజకయపార్టీల జగిత్యాల జిల్లా నుండి నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కన్వీనర్ దొంతి నాగరాజు బీసీ నాయకులు శీలం ప్రవీణ్ తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ చింత గంగాధర్ బ్రహ్మాండబేరి నరేష్ బుర్ర ప్రవీణ్ గౌడ్ ఎల్లా రాజన్న నాదెం శంకర్ ముత్తయ్య మల్లేష్ అనురాధ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 11:** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ పిలుపునిచ్చారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ దోమల పెరుగుదలను అరికట్టడం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో, పరిసరాల్లో శుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మురికి కాల్వల్లో స్ప్రే చేయడం, ఖాళీ ఉన్న కుండీలలో నీటిని తొలగించడం, టైర్ పంచర్ల దుకాణాల్లో నిల్వ ఉన్న నీటిని తీసివేయడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి డ్రములు, తొట్టెల్లో నీరు నిల్వ ఉండకూడదని, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. పరిశు



భ్రతతో పాటు, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, పర్యవేక్షకులు, వార్డ్ ఆఫీసర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్ బిగించాలి

**-జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 11 :** ట్రాఫిక్ రూల్స్ ప్రకారం ప్రతి వాహన చోదకుడు తన వాహనానికి నంబర్ ప్లేట్ బిగించుకోవాలని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ రఘు చందర్ సూచనలతో శుక్రవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ లు నెంబర్ ప్లేట్, వాహన పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను



గుర్తించి, వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకో వాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇకపై తరచు వాహన తనిఖీలు ఉంటాయని,జగిత్యాలలో వాహనదారు లందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.